# క్లోజ్ డోర్ కేస్...

పెవింబిస్ అచ్యుతవల్లి

"బాబాయ్!" నెమ్మదిగా తలుపవతలనించి సన్నటి గొంతు విన్పించింది. చలపతి ముందుకు చూసేడు. హాలులో ఈజీఛెయిర్‌లో కూర్చుని పేపరు చదువుకుంటున్నాడు. తలుపవతల పచ్చని చిన్న పాదాలు కన్పించాయి. వెనక్కు చూసేడు. రాజేశ్వరి పెరట్లో తులసి పూజ చేసుకుంటోంది. పిల్లలంతా ఎక్కడున్నారో అజలేదు. రాజేశ్వరి పూజలో కూర్చుందంటే అర్ధగంటదాకా లేవదు. నెమ్మదిగా పిల్లిలా పడకగదిలోకి వెళ్లి వంకీకి తగిలించిన షర్టు జేబులోంచి పాతిక రూపాయలు తీసి బయట నించున్న శకుంతలకిచ్చేడు. శకుంతల చలపతికి స్వయానా అన్నకూతురు కాదు. శకుంతల తండ్రీ, చలపతీ అక్కచెల్లెళ్ల పిల్లలు. శకుంతల టెన్తుక్లాసు చదువుతోంది. శకుంతలకాక ఇంకో చిన్నపిల్లాడు వున్నాడు. ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. శకుంతల తండ్రి రామారావు ఒక పెద్దమోటో గారేజిలో పనిచేస్తున్నాడు. చలపతి రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్నాడు. చలపతికి అయిదుగురు పిల్లలు. రాజేశ్వరికి బంధుబలగం అంటే అంత గిట్టదని అందరూ అనుకుంటారు. చలపతికి అయిదారుగురు అన్నతమ్ములు. నలుగు రక్కచెల్లెళ్లు వున్నారు.

అంతా, "వాడికేం లోటు? రెండు చేతులా సంపాదనే! రాజేశ్వరి తెలివైనది. ఇరుగు ఇంగలం పొరుగు మంగలంగా వుంటుంది. పిల్లలని లక్షాధికార్లగా చేస్తుంది" అంటారు. రాజేశ్వరికి రామారావు సంసారంతోసంబంధం పెట్టుకోవటం ఇష్టం వుండదు. కుముద రామారావు భార్య. ఇద్దరే పిల్లలు. ఒక్కగా చదువుకుంటున్నారు. రామారావు తెచ్చిన దేదయినా వుంటే వాళ్ళకు సమృద్ధిగా సరిపోతుంది. అయినా నెలలో ఒకటిరెండు సార్లు ఏదో వంకన పదీ పాతికా, చలపతి నడిగి అప్పు అంటూ తీసుకుంటూ వుంటారు. అలా తీసుకున్నాక మళ్లీ ఎన్నడూ పదికాకపోతే అయిదు అయినా, తీర్చిన పాపాన్న పోలేదు.

"వాళ్లకేదో మనకి తేరగా డబ్బు వస్తోందని అనుకుంటున్నారు. ఇదెక్కడి బాదరాయణ బంధం! ఇంక ఇవ్వకండి. రోజూ పిండి వంటలు చేసుకు తినకపోతేనేం! మళ్లీ అప్పు లంటూ తిరక్కపోతేనేం?" అంటుంది రాజేశ్వరి.

"పోన్లెద్దూ! మనవాళ్లు! లేదని చేయిచాపితే ఎల్లా పొమ్మంటాం!" అనేవాడు.

"వాళ్ల పద్ధతి నాకు నచ్చలేదు. ఏదోవూరికే పోతోందన్నట్లు తీసుకుంటున్నారు" అంటుంది రాజేశ్వరి. మరీ ముఖం ఎదుట దెబ్బలాడక పోయినా, మనస్సు విప్పి సంతోషంగా కుముదని కానీ శకుంతలనికానీ పలకరించదు రాజేశ్వరి.

"అమ్మా! పెద్దమ్మ ఎప్పుడూ ముఖం ముడుచుకుని వుంటుంది. వాళ్లింటికి నేను వెళ్లను అప్పుకి" అంటూ శకుంతల మొరాయిస్తుంది.

"ఆవిడతో మనకేం పని? బాబాయ్ ఇస్తాడుగదా! వెళ్లు" అంటుంది కుముద. కుముదకన్న రాజేశ్వరి పెద్దది, నాలుగు సంవత్సరాలు. అంచేత రాజేశ్వరిని పిల్లలు పెద్దమ్మ అంటారు. చలపతిరామారావుకన్న సంవత్సరం చిన్న. అంచేత చలపతిని బాబాయ్ అని పిలుస్తారు. చలపతికి, అందరూ తనని మంచివాడని కుటుంబంలో ఎవరికి ఏం విపత్తు వచ్చినా ఆదుకుంటాడని అనుకుంటూంటే తృప్తిగా వుంటుంది.

"ఒకరికి ఇవ్వటంలోని ఆనందం, ఆత్మతృప్తి తెలియదు. అడవిమనిషి!" రాజేశ్వరి గురించి అతని అభిప్రాయం అది.

"మూరా బారా తెలియదు. వాగు వచ్చినప్పుడే ఆనకట్ట కట్టుకోవాలి. ఇప్పుడు ఇల్లా చెల్లా చెదురుగా ఖర్చులు పెట్టుకుంటే రేపు పిల్లలు పెద్దవాళ్ళవుతే ఎల్లాగు నెగ్గుకువస్తాము? అప్పుడు ఈ బంధువు లెవరన్నా సాయపడతారా? అయినా మనది మనం ఒళ్లు తెలియకుండా ఖర్చుపెట్టేసుకుని అవసరానికి లేకపోతే అంగలార్చుకుంటూ కూర్చోవటం ఎంత అసహ్యంగా వుంటుంది! ఈ మనిషికెంత చెప్పినా అర్థంకాదు" అనుకుంటుంది రాజేశ్వరి. పూజ ముగించి హాలులోనికి వచ్చింది. ఏమీ తెలియనివాడిలా పేపరు ముఖానికి అడ్డుపెట్టుకుని ఏకదీక్షగా చదువుకొంటున్నట్లు నటిస్తున్నాడు చలపతి.

"ఎవరో పిలిచినట్లున్నారు!" అంది రాజేశ్వరి.

"అబ్బే లేదే! నాకేం వినపడలేదు" అన్నాడు.

"ఎందుకు వినపడలేదు! గదిలోకి వెళ్ళి వచ్చేరుకదా!" అంది నవ్వుతూ.


"నువ్వు పూజ చేసుకుంటున్నావా! లేక హాలుమీద ఒక కన్నువేసి వుంచుతున్నావా?"

"నాకు అన్నీ తెలుసు. ఆ కుముద మళ్లీ పదో పరకో కావాలని ఆపిల్లని తోలి వుంటుంది. గోడవద్దకు వచ్చి నేను తులసి కోటవద్ద కూర్చున్నానో లేదో చూసి వెళ్లింది. నాకేం! పద్దస్తు పని చేస్తున్నారు. ముందు ముందు మీరే ఇబ్బందుల్లో పడతారు."

"శాపనార్థాలు మొదలా!"

"తాగేవాడిని ఎక్కువ తాగకు జబ్బు చేస్తుంది అంటే నాకు జబ్బు చేయాలని నీ కోరికా అంటాడు దుబారా మనిషిని దుబారా చేయకు లేమి అనుభవించలేవు. అంటే నాకు లేకుండా పోవాలని కోరుకుంటున్నావు అంటాడు. అది మా కోరిక ఎందుకు అవుతుంది! భవిష్యత్తులో ఇల్లా అవటానికి అవకాశాలున్నాయని చెబుతాము. తెలిసి తెలిసి బురదగుంటలోకి దిగేవాళ్లని ఎవ్వరూ ఆపలేరు. ఆ మనుష్యుల పతనాన్ని చూస్తూ ఊరుకోలేక ఏదో అంటాము కాని—"

"పరులకు చేతనయిన సాయంచేయటం బురదగుంటలోనికి దిగటమా! చూడు రాజీ! మనం సంఘజీవులం. మనకీ అవసరాలు వస్తాయి. వీలయినంతలో నలుగురితో మంచిగా వుంటూ నలుగుర్నీ కూడగట్టుకు రావాలి. చుట్టాలు దొంగలు. సుతులు బుణస్థులు. కాంతలు సంసార కారణంబు! అన్నారు




మహామహులు ఎవరో. అందర్నీ మన కను గుణంగా మలుచుకోవాలంటే ప నం ఏదో కొంత వదులుకోక తప్పదు.''

"సరేలెండి. మనం ఎంత చేసి ా అవతల వారికి కృతజ్ఞత వుండదు. మన సంసారం వూసు చూసుకోకుండా వూళ్లోవా కి ఉపకారాలు చేయటం ఎందుకు! వాళ్లకు ృతజ్ఞతలు లేవో అని గోలచేయటం ఎందుకు! ' అంటూ లోపలికి వెళ్లింది రాజేశ్వరి.

"ఎల్లా పట్టేసిందో! వేటకుక -లాంటిది రాజేశ్వరి!'' అనుకున్నాడు చలపతి

చలపతి భోజనంచేపి ఆఫీసుక వెళ్లాడు. ఆరోజు పిల్లలందర్నీ స్కూల్‌కి ప ుపి తీరుబడిగా కూర్చుంది. పోస్టుమాను ఉత్తరాలు కిటికీలోంచి గిరవాటెట్టి వెళ్లాడు. ోజూ చలపతికి యెక్కడ్నించో వుత్తరాలు వస్తూనే వుంటాయి. రాజేశ్వరికి వుత్తరా ు చదవాలన్నా వ్రాయాలన్నా విసుగెక్కువే! అ ునా ఏమీ తోచక కవర్లు విప్పింది. చలపతి ెదతండ్రి కొడుకు వ్రాసేడు. కూతురు పెళ్ళి ంబంధం సెటిల్ అయ్యిందిట. నాలుగువే సర్దితే చాలుట. పెళ్లి ముహూర్తం పెట్టగా ే,నువ్వూ నీ భార్యపిల్లలూ, నాలుగురోజులు ుందుగా రావాలని వ్రాసేరు.

"హుం. నాలుగువేలు! అవత మామగారు పెద్ద మొఖాసాదారు. బావమ ది జిల్లా ఆఫీసరుగా వున్నాడు. అన్న ల , బావలు అందరూ డబ్బులో మునిగి తేలుత న్నవారే! అందరికీ ఈయనే దొరికాడు కాబో ! వెర్రివాడి భార్య వాడకట్టుకి వదిన ంటారు. అల్లాగే వెర్రిదాని భర్త వాడకట్టుకి మామ అవుతాడు కాబోలు!'' ఉత్తరం దాచేసింది రాజేశ్వరి. ఆమె వెర్రికాని కొబ్బరికాయల దొంగతన ు అరికట్టడానికి మడిచీర ఆగుతుందా! ారం పదిరోజులు గడిచినా చలపతి నించి జ ాబు రాకపోయేసరికి అతని పెదతండ్రికొడుకు జగపతి దిగబడిపోయేడు. ఆ సమయ ని ి చలపతి ఏదో వూరు కేంప్‌కి వెళ్ళేడు. ాళ్లకు నీళ్లిచ్చింది. కుటుంబ యోగక్షేమాలు అడుగుతూ రాజేశ్వరి.

"అం ా కులాసే నమ్మాయి! చలపాయి లేడూ!'' న్నాడు ఈజీఛేర్‌లో జారబడుతూ.

"లేరు. కేంప్‌కి వెళ్లారు. దాహం ఇమ్మంటారా?'' ంటూ లోపలికి వెళ్ళి మజ్జిగ తేటలో ని మ్మరసం పిండి రెండు చెమ్చాలు పంచదార వేసి బాగా కలిపి ఫ్రిజ్‌లోంచి ఐస్ క్యూబ్స్ ెండువేసి తెచ్చి ఇచ్చింది. ఆయన నెమ్మదిగా హాయిగా కొంచెం కొంచెం సిప్ చేస్తూ త్రా ాడు. రాజేశ్వరి గడప కవతల నించుంది.

"మనమ్మాయికి సంబంధం సెటిలయ్యిందమ్మాయ్. వచ్చేనెలలో ముహూర్తం పెట్టుకుందామని మగపిల్లాడి తరపువాళ్లు తొందర చేస్తున్నారు. నువ్వూ పిల్లలు నాలుగురోజులు ముందరగా రండి. తప్పకుండా ముందరగా తీరిగ్గా రావాలని చెప్పమని మీ అక్కయ్య మరీమరీ చెప్పమంది. ఎల్లాగూ పనిమీద వస్తున్నాను కదా, చలపాయ్‌కి చెప్పిపోదామనుకున్నాను. ఇంట్లో లేకపోయాడు!'' అన్నాడు బట్టతల తడుముకుంటూ.

"ఊం. నేను చెప్తాను లెండి. శుభలేఖ పంపుతారు కదా? తప్పకుండా వస్తాము. నలుగుర్నీ చూపినట్లు వుంటుంది. ఇల్లా సందర్భం వస్తేకదా మనవాళ్లు నలుగురూ కలుసుకోవటం!'' అంది రాజేశ్వరి.

ఈయన చప్పున జెండా ఎత్తేస్తే బాగుండును అనుకోసాగింది రాజేశ్వరి. జాబువ్రాసినట్లు చెప్పటంలేదు. మానవుడు కన్నంలో తేలుకుట్టిన దొంగలా వూరుకున్నాడు. చాలాసేపు అనుములు మినుములూ నములుతూ కూర్చున్నాడు. చివరికి "ఉత్తరం వ్రాసేను. చెప్పలేదామ్మాయ్ చలపాయి నీకూ?'' అని సాగదీసేడు.

"అబ్బే! ఆయన ఆఫీసుపనులు ఆయనవే! నాతో అంత తీరిగ్గా మాట్లాడుతారా! మీ తమ్ముడికి అన్నీ తొందర పనులే....!'' అంది.

"మరేంలేదు. వరినాట్ల కాలం ముంచుకు వస్తోంది. సంబంధం స్థిరపరిచాము కదా. ఫిబ్రవరిలో ముహూర్తం పెడదామంటే అప తలవాళ్ళూ తొందరపడుతున్నారు. ఆకలేసినప్పుడే అన్నం పెట్టాలి అని వాళ్లమోజుగా వున్నప్పుడే అయిందనిపిస్తే మంచిది అంటోంది మీ అక్కయ్య కూడాను. దానా దీనా, డబ్బుకి కొంచెం కురదలా వచ్చేట్టుంది. చలపాయి ఏమన్నా సర్దుతాడేమో అని వుత్తరం వ్రాసేను. జవాబు రాలేదు. అటు పొలం పనులకీ, ఇటు పెళ్ళికీ సర్దుకోలేమని భయంగా వుంది. ఆడపిల్ల పెళ్లి ఆరు నెలలు ఖాయిలా అని వూరికే అన్నారా!'' అన్నాడు.

"ఆయన వచ్చేక నేను కనుక్కుంటాలెండి'' అంది రాజేశ్వరి.

"అల్లా వూళ్లోకి వెళ్లి వస్తాను'' అంటూ సంచారానికి బయలుదేరాడు. తేలిగ్గా ఊపిరి విడిచింది రాజేశ్వరి.


"మహాతల్లి నసిగేసింది. ఇంట్లో హంగూ ఆర్భాటం బాగానే వుంది. రెండుచేతులా దోస్తున్నాడు. వాడిదేం పోయింది? ప్రజల మీదపడి బ్రతుకుతారు'' అనుకున్నాడు.

రోజులు బాగానే గడుస్తున్నాయి. చలపతి సంపాదనమీద బంధువులకళ్ళే కాక ఎమర్జన్సీ ప్రభుత్వం కళ్లుకూడా పడ్డాయి. పనీపాటులేని రోజుల్లోకూడా ఏదో వంకన వూరిమీద వస్తాడని గ్రామోద్యోగులు గుసగుసలాడేరు. గోదావరికి వరదలు వచ్చేయి. లంకలన్నీ మునిగిపోయేయి. లంకల్లో మొక్కజొన్న, కాయగూరలు పండించుకుని తెప్పదాటి వూళ్లల్లోకి

వచ్చి అమ్ముకుని పొట్టపోసుకు ే కూలినాలి జనం అంతా వూళ్ళల్లోకి వచ్చేర . స్థానికంగా వున్న ఆఫీసుల్లోనూ, స్కూళ్ళ నూ వాళ్ళకు తాత్కాలికంగా నివాసం కల్పిం ారు. బాధితుల లిస్టు తయారుచేశారు. య ఫయ్ బస్తాల బియ్యం పంపిణీకోసం వచ్చేయి పదిబస్తాల్ల బియ్యం తలో కుంచెడూ కొలిచి ్లే కొలిచి, మిగతావి వూళ్లో షావుకార్ల కొ ్లలోకి వెళ్ళిపోయేయి. కూలీనాలీ, బీదాబిక్కీ జనం వూళ్ళల్లోకి చీమలబారుల్లా వచ్చేరు.

"అమ్మా తల్లీ! వరదల్లో వ లంకలన్నీ మునిగిపోయేయి. పిల్లలకి పట్టెడన్నం పడెయ్యండి తల్లులూ!" అంటూ ఇల్లిల్లూ తిరగటం మొదలుపెట్టారు జనం.

"మీకిదేం ఖర్మరా! గవర్నమెంట్ బస్తాలకి బస్తాలు బియ్యం శాంక్షన్ చేసింది. చుట్టూ జల ప్రవాహం వున్న వాళ్ళకి కూడా సైనిక సహాయంతో, పడవల్లో ఆహారధాన్యాలు జేరవేస్తోందని పేపర్లలో వార్తలు వస్తున్నాయి. మాకుమటుకు ఈ ముష్టివాళ్ల బెడద తప్పటంలేదు. ఎక్కడో కొంపలంటుకున్నాయి అనుకుంటే, అగ్నిబాధితులు, ఏళ్లు పొంగాయి అంటే వరద బాధితులు, సరిహద్దుల్లో సంచలనం వచ్చిందంటే కాందిశీకులూ, ఇళ్లమీద పడతారు. ఎందాకనీ లేదని పాఠం వల్లించ గలం?" అంది రాజేశ్వరి.



"అయన్నీ మాదాకా రా నిస్తారేటండీ! ఉజ్జోగులే పంచుకు తింటారు. దొంగనా కొడుకులు. మా పేరు సెప్పుకుని అళ్లు మూటలు జేరేసుకుంటారు, మేవు అడుక్కు బొడుక్కు బతికేవాళ్లం కావు తల్లా! కాయకస్టం జేసుకుంటాం. మా కన్న కనికస్టంవోళ్లు ఉజ్జోగులు. అళ్లది కడుపో కాళింగ మడుగో కాని గవర్న ెంట్ ఏం జేసినా ఈ ఉజ్జోగుల సేతలనించి ఇవతలకి ఊడిరావడం నేదు. ఏంజేయం తల్లా? కాస్త నీరు తీస్తే, మా లంకలకు మావుపోతాం. కాయో, కసరో పండించుకుంటాం. తింటాం. తీరని ఆకలి మాకు ేదు తల్లా!" అన్నాడు ఒకడు.

"ఓ సీ దుంపతెగ! ఎంత చదువు చదివార్రా" అంటూ ఓ కుంచెడు బియ్యంతెచ్చి "నలుగురూ పంచుకోండి" అంది రాజేశ్వరి.

"అమ్మా! చదువులు చదివితే ఈ లంకల్లో పడివుండాల్సిన ఖర్మమేటి?" అన్నాడు అతను.

వరదలు తగ్గుముఖం పట్టేయి. చలపతి అక్కకూతురు పెళ్లి వారం రోజులు వుంది. శ్రావణమాసం వర్షఋతువు. అస్సలు ఎండ రావటంలేదు. పిల్లలందరి బట్టలు డ్రైవాష్కి ఇచ్చింది. తన పట్టుచీరలునాలుగూ, చలపతికి నాలుగు జతలూ, మొత్తం అరవయిరూపాయిలు చాకలిబిల్లు ఇస్తుంటే చలపతిమేనల్లుడు వచ్చేడు.


"చాకలిబిల్లు అరవయిరూపాయలా!" అన్నాడు.

"మరే! వారంరోజులాయి చూస్తున్నాను ఎండ రావడంలేదు. డ్రైక్లీనింగ్కి ఇచ్చాను. ఏంచేయను?" అంది రాజేశ్వరి కాఫీ కలిపి ఇస్తూ.

"అవునూ? మామయ్యను సస్పెండ్ చేశారుట నిజమేనా?" అన్నాడు రహస్యంగా గొంతు తగ్గించి.

"ఛ ఛ!" అంది.

"అందరూ అనుకుంటున్నారు. ఇంట్లో చెప్పలేదు కాబోలు. నువ్వు బాధపడతావని." అన్నాడు. అతను కాఫీ త్రాగి అవతలకు వెళ్ళాక రాజేశ్వరి ఆలోచనలో పడింది. అవును. నిజంగా వారంరోజులనించి చలపతి అదోమాదిరిగా వుంటున్నాడు. ఉత్సాహంగా ఉండటంలేదు. అన్నం నీళ్లు కానకుండా అక్కడికనీ ఇక్కడికనీ తిరుగుతూ వుంటు




న్నాడు. ఆఫీసు విషయాలు ఎ తో ఎప్పుడూ చెప్పడు. తను ఏమని అడుగుతుంది? ఏమన్నా అన్నా దెప్పటాని దా సమయం అంటాడు. గ్రహచారం కా పోతే, లక్షలు గుంజుకుని బాహాటంగా మే డలూ మిద్దెలూ కట్టుకుని కుబేరులు అయి పోతున్నవాళ్లని ఎవరూ ఏమిచేయలేరుకాని, ఎ శాకానీ ఉద్యోగస్థులమీదే జులుం చలాయిస్తారు. వీళ్ల కక్కుర్తి పడగల అవకాశం వందలసంఖ్య దాటదు. పాతిక, పరక. ద నికే పెద్ద పెద్ద శిక్షలు. రెండువందలు తీసుకున్నవాడికి రెండేళ్లు కఠిన కారాగారవాస శిక్ష అంటూ పేపర్లలో చదువుతున్నాం. మరి రెండు లక్షలు స్వాహాచేసినవాడికి? పూలదండలు సన్మానాలూనా? జనం నీకు డబ్బు ఎల్లా వచ్చిందో ఆలోచించదు. డబ్బు కూడబెట్ట గలగటమే వ్యక్తి సామర్థ్యమనకు గీటు రాయి! డబ్బు చేరవేయనివాడు అసమర్థుడు! అవివేకి! మంచితనానికి మారు పేరు పిరికివాడు! రాజేశ్వరికి కన్నులు చెమర్చాయి. అన్యమనస్కంగానే పనులు చేసుకుంటోంది. చలపతిని ఏమీ ప్రశ్నించ లేదు.

"పిల్లలూ నువ్వు వెళ్లండి పెళ్లికి." అన్నాడు పెళ్లి నాలుగు రోజుల్లోనికి వచ్చేక.

"మీరు రారా!" అంది.

"నాకు అర్జంటు పనులున్నాయి."

"ఏమిటా అర్జంటుపనులు? సరదాగా రండి. నాలుగు రోజులు సెలవుపెట్టండి. అందర్నీచూచి రావచ్చును. మావాళ్లనీ చూసి చాలరోజులయింది."

"వద్దు రాజీ! నేను రాను. బలవంతం చేయకు." అన్నాడు. మనస్సులో ఏదో మధనపడుతున్నాడు. ఒంటరిగా వదిలితే ఏమి అఘాయిత్యం చేస్తాడో! అని భయపడింది. నెమ్మదిగా లాలనగా అసలు సంగతి రాబట్టాలి అనుకుంది "ఏమండీ నేను ఒకటి అడుగుతాను. నిజం చెబ్తారా?"

"ఎందుకు చెప్పను?"

"మీ ఉద్యోగంగురించి అందరూ ఏదో అనుకుంటున్నారు. నిజమేనా?"

"ఏమి అనుకుంటున్నారు?"

"సస్పెండ్ చేసారని."

"నిజమే! మొన్న వరదలు వచ్చేయి కదా! బియ్యం పంపిణీలు తేడాలు వచ్చేయని ఎంక్వయిరీ మొదలుపెట్టారు. ఎవడో కుళ్లు వెధవ రిపోర్టు ఇచ్చేడు."

"తేడాలు ఎందుకు వచ్చేయి - గవర్నమెంట్ ఎంత శాంక్షన్ చేస్తే అంతా సక్రమంగా పంపిణీ చేస్తే! ఎందుకు వచ్చిన కక్కుర్తి పనులు? గవర్నమెంట్ మీకు జీతాలు ఎందుకు ఇస్తున్నట్లు? కంచే చేను మేసినట్లు నలుగురికీ మేలు చేయవలసిన ప్రభుత్వోద్యోగులే ఇల్లా స్వార్థపరులైతే ప్రజాహితకార్యాలు కుంటిగుర్రం సవారీలా నడవక ఏంచేస్తాయి?" అంది.

"ఆగాగు. నేను ఒక్కణ్నే అనుకున్నావా మొత్తం. తాశిల్దారు మొదలు గ్రామోద్యోగులదాకా వుంది, చేతులు చాపటం! అంతా పంచుకోవటంలో మాదాకా వచ్చేది పది పర్సెంట్ మాత్రమే!"

"అదిమాత్రం ఎందుకు! ఎవళ్లో ఏదో చేస్తున్నారని మనమూ చేస్తామా! బయట పడితే ఎంత అవమానం! మొత్తం కుటుంబం అంతా ఇల్లానే నడుస్తోందని కోరా! మనకు మనం జాగ్రత్తగా వుంటే చాలదా!"

"ఇది ఒక విషవలయం. చేతులు చాపక పోతే ఏదో లప్పవుంది అనుకుంటారు."

"అనుకుంటే అనుకుంటారు. మనకి వచ్చే జీతంలో జాగ్రత్తగా గడుపుకొంటే ఎందుకు సరిపోదు! మనిద్దరం ఒకమాట మీద సంసారం నడుపుకొంటే మన జీతం మనకి చక్కగా సరిపోతుంది." అంది రాజేశ్వరి.

"నేను నీమాట దేనికి కాదన్నాను?"

"అనలేదు అనుకోండి." నసిగింది. వున్నమాట చెప్పదల్చుకోలేదు. సాయంకాలం కుముద వచ్చింది. శకుంతల, విశాలి పాసవటంతో ప్రచారక్ ట్రయినింగ్‌కి హైదరాబాదు వెళ్లింది.

"పెళ్లికి ప్రయాణమా!" అంది.

"ఆఁ. నువ్వు వస్తున్నావా!" అంది రాజేశ్వరి.

"నేను ముందు రావటం ఎందుకు? వి. ఐ. పి. లిస్టువాళ్లం కాముకదా! ఆ సమయానికి వస్తాను." అంది.

"సరే! వదినగారు అడిగితే అల్లాగే చెబుతాను." అంది రాజేశ్వరి. భర్త రాకుండా పెళ్లికి వెళ్లటానికి మనస్కరించ లేదు-అయినా వెళ్లకుండా వుంటే మరి తాటాకులు కట్టేస్తారు అని భయం. వెళ్తే భర్త రానందుకు ఏమి విమర్శలు వస్తాయో అని భయం. అట్లాగే ప్రయాణమై అయ్యింది. పెద్ద పిల్లలు ముగ్గురినీ వదిలేసి చేతిపిల్లను, చంటిపిల్లను తీసుకుని వచ్చింది. రాజేశ్వరిని చూసి,

"అదేమిటమ్మా చలపాయ్ రాలేదా?...." అంటూ మామగారు అడిగారు.

"ఆయనా పిల్లలూ తర్వాత వస్తారండీ." అంటూ లోపలికి వెళ్లి ఆడవాళ్లల్లో కలిసి పోయింది.


"ఏమే! ఇల్లారా!" అంటూ చిన్నప్పట్నించీ బాగా చనువు వున్న స్నేహితురాలు బంధువు అయిన అమ్మాజీ ప్రక్క గదిలోకి తీసుకు వెళ్లింది. "మీవారి ఉద్యోగం పోయిందట నిజమేనా!" అంది. అంత సూటిగా ముఖం

మీదే అడిగేయటంతో ముఖం నల్లబడింది రాజేశ్వరికి. ముందు అమ్మాజీకే చలపతిని అడిగారు. అయితే కట్నంలో తేడాలువచ్చి చలపతి నాన్న అమ్మాజీ సంబంధం వద్దనే సాడు. అమ్మాజీ భర్త పల్లెలో పదెకరాలున్న ఆసామీ; ఇల్లూ పాడికి పశువులూ ఉన్నాయి. కడుపులో చల్ల కదలకుండావున్న వూళ్లో స్తిమితంగా కూర్చున్నారు. ఇంటి ఖర్చులకు పోను, మిగిలిన పదీ పరకా వానా కాలంలో కూలినాలీ జనాలకు అప్పులిచ్చి రూపాయికి పదిపైసలు వడ్డీ తీసుకుంటూ పాతిక ముప్పయ్ వేల రూపాయలు జేరవేసారు. అయినా అమ్మాజీకి చలపతి బి.ఎ ప్యాసు అయినాడనీ ఉద్యోగస్థుడనీ మనస్సులో గౌరవం వుండేది. రాజేశ్వరి చిన్నప్పటి స్నేహితురాలే కాక బంధువు కూడా అవటంతో మరీ చనువుగా వుండేది. ఇన్‌స్పెక్టర్ భార్య అయినందుకు మనసులో, జెలసీగా కూడా వుండేది అమ్మాజీకి. "ఎవరు చెప్పారు?" అంది రాజేశ్వరి.

"ఇల్లాంటి వార్తలు దాగుతాయా! నిమిషంలో ప్రాకిపోతుంది. అయినా నువ్వు నీ ఖర్చులు పెంచేస్తోంటే మగవాడు ఏం చేస్తాడు! అవకాశం వున్నంత మేరకూ లంచాలు పట్టేడు. పాపం ఎన్నాళ్లు దాగుతుంది! చక్కగా బుద్ధిగా తీరసగా ఉద్యోగం చేసుకుంటూంటే బాడ్‌మార్కు లేకపోతే ఈ పాటికి తాశీల్దారు అవును"

రాజేశ్వరి ఏం అనలేదు. తనకి జ్ఞాపకం వున్నంతమటుకు చలపతిని తను అవికొనమని ఇవి కొనమని ఎప్పుడూ వేధించలేదు. జీతంలో నెలకు నాలుగు వందలు నెల మొదట్లోనే ఇచ్చేవాడు. వాటితోనే ఇంటద్దె, పాలు నిత్యావసర వస్తువులు నెలంతా సర్దిపెట్టేసేది. చలపతి తరుచు కాంపులకి వెళ్తూండేవాడు. పిల్లలూ తనూ ఏ చారూ అన్నమో తినేసేవారు. పిల్లలు తను ఏదిపెడితే అదే తిని వూరుకుండేలా పెంచింది. పుట్టింటికి వెళ్తే అన్నలు, అక్కలు పెద్దతండ్రులు, పిన తండ్రులు పది అయిదూ ఇచ్చేవారు - పిల్లలకి ఏమన్నా కొనుక్కోమని. ఆ డబ్బు ఖర్చు చేయకుండా స్టీల్ గిన్నెలు అవీ కొనేది ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టి సీలింగ్ ఫాన్, ఫ్రిజ్ సోఫా సెట్టు అన్నీ అమర్చుకుంది. ఇన్‌స్టాల్‌మెంట్స్ సిస్టమ్ వచ్చేక చిన్న చిన్న

టపాకాయ పేలనందువల్ల ....



....ప్రమాదం ప్రక్క పేజీలో

సంసారం వాళ్లుకూడా అన్నీ అమర్చుకుందుకు వీలు అవుతోంది. అవి అన్నీ వీళ్లకు తెలియనివికావు. చివరికి ధర్మవరం పట్టుచీర కొనాలన్నా సంవత్సరం ఇన్‌స్టాల్‌మెంట్ నెలకు పదిహేను రూపాయలు చొప్పున కట్టి కొనుక్కుంది. ఉన్నదాంట్లో నీటుగా దర్జాగా వుండాలని తన తాపత్రయం. పెళ్లిలో చలపతి రానందుకు చాలామంది నొచ్చుకున్నారు.

"పాపం బోరవిడుచుకుని తిరిగేవాడు మరీ ఎడా పెడా వాయించేస్తుంటే ఎంత ఓటిడోలు అయినా మోతపెట్టక మానుతుందా! అందులో ఎమర్జన్సీ ఆయె!" అన్నారు ఒకరు.

"ఇల్లు చూడాలి. కలక్టరుగారి ఫాయాలో వుంటుంది ఎప్పుడూనూ. అర్ధరాత్రి వెళ్లినా పదివేలు కాష్ కావాలంటే వాడిదగ్గరే ధోరికేది" అన్నారు ఇంకొకరు.

"రాజేశ్వరి ముఖం చూడండర్రా. పాపం; దమ్మిడీలా పెట్టుకు తిరుగుతోంది. బారెడు ఎగరకపోతే నేం మూరెడు కృంగకపోతేనేం!" అన్నారు ఇంకొకరు.

"అమ్మాయ్. సస్పెన్షనేనా ఊస్టింగ్ ఆర్డర్సు వచ్చేయా!" అని రహస్యంగా అడిగాడు మామగారు.

"నాకు తెలియదండి సమంగా. మీ అబ్బాయి నాతో ఏమీ చెప్పరు" అంది రాజేశ్వరి.

"తెప్పలుగ చెరువునిండిన కప్పలు పదివేలు చేరు అన్నట్లుగా ఆయన ఉద్యోగం చేస్తూండగా, ఆహ చలపాయి అంతవాడు. ఇంతవాడు అని ఉబ్బేసేవారు. వాళ్ల ముఖప్రీతి మాటలు తను గ్రహించినా భర్తకు హితవుచెబితే వినిపించుకునేవాడు కాదు. మన వెనకాల ఎవరేమనుకుంటే మనకేం ముఖం ఎదరగా ఆప్యాయంగా పలకరిస్తారు అదేచాలు. నలుగురికీ మంచిచేయాలి. మంచి అన్పించుకోవాలి అనేవాడు. ఎక్కడుంది మంచి!


"ఇకముందైనా జాగ్రత్తగా వుండమ్మా, లేనిపోని దర్జాలకు పోక!" రైలు ఎక్కించుతూ నీతి బోధచేసాడు మామగారు. దర్జాలకు పోయిందా తను! ఒక్కపైస ఆయన సంపాదనలోనిది వుందా తను పోయిన దర్జాలకు?

పెళ్లి అయిన మర్నాడే చిట చిటలాడుతూ వచ్చిన రాజేశ్వరిని చూస్తూనే గ్రహించేడు చలపతి. "మీవాళ్లింటికి వెళ్లలేదా!" అన్నాడు.

"ఎందుకు? నేను సతీదేవిలా అగ్నిప్రవేశం చేయటానికా! ఇక్కడికి వెళ్లినా కడుపు నిండింది చాలును" అంది రాజేశ్వరి.

"నేను అనుకుంటూనే వున్నాను. అందుకే నేను రాలేదు. మనుష్యలన్నాక ఏవో మాటలు పుడుతూనే వుంటాయి."

"ఇకనైనా జాగ్రత్తగా వుండమన్నారు మీ నాన్నగారు. నాకు నోటిదాకా వచ్చింది. ఇకనైనా మా సంసారం మమ్మల్ని చేసుకో




నివ్వడి. అప్పులు అంటూ, పెళ్లిళ్లు అంటూ పురుళ్లు అంటూ మమ్మల్ని డబ్బు కోసం వేధించకండి అందామనుకున్నాను. పెద్ద ముండాకొడుకు ఎందుకు లెమ్మని వూరుకున్నాను" అంది.

"పోన్లెద్దూ. ఏదో అంటారు పెద్దవాళ్లు."

"నేను దర్జాలకు పోయేనట. అంత నా స్టేటస్ మెయిన్‌టెయిన్ చేయటానికి మీరు లంచాలు పట్టారుట! మీరిచ్చిన డబ్బు కాక, పైగా ఒక్క నెలన్నా మిమ్మల్ని ఎక్స్‌ట్రాగా డబ్బు అడిగానా! నేనూ పిల్లలూ ఎల్లాగ ఏమి తింటున్నామో మీరు గమనించారా! సరదాగా నేను కూడబెట్టి కూడబెట్టి బీరువా, సోఫా, అవీ కొనుక్కుంటే వీళ్లందరూ మీరు లంచాలు తీసుకున్న డబ్బుతోనే ఇవి అన్నీ కొనుకున్నా ననుకుంటున్నారు. చూడండి. తాటిచెట్టుక్రింద మంచినీళ్లు త్రాగినా తాటికల్లే అంటారుట. అల్లాగుంది" అంది రాజేశ్వరి.

"పోన్లెద్దూ మళ్లీ మనకి మంచిరోజులు వచ్చినప్పుడు వాడెప్పుడూ మెరికెలాంటివాడే అని మెచ్చుకుంటూ చుట్టూ చేరుతారు. ఎందుకు గొడవ!"

"అప్పుడే చెప్తాను జవాబు. మీరుమటుకు "దానకర్ణ" బిరుదు వదిలెయ్యాలి ఎవర్నీ చేరనీయకూడదు. మన సంసారం మనం చేసుకుంటే ఈ గాలి వాన వచ్చేదా!" అంది.

"నీతో మన సంసారం చేయక ఎవరితో చేసాను!" అన్నాడు చలపతి నవ్వుతూ.

"అదికాదు మీరు ఎవరు డబ్బు అడిగినా లేదనకుండా ఇచ్చేవారు. పోనీ అవసరాలకు ఆదుకుందామనే సదుద్దేశ్యంతో మీరు ఇస్తే. మీరేదో కొల్లలుగా సంపాదించుతున్నారని వాళ్లనుకునేవారు. దాంతో మీకు ఇప్పుడు ఉద్యోగంలో గొడవలు వచ్చేయనగానే మీరు ఒక్కరే వేలకివేలు లంచాలు తిని పట్టుపడిపోయేరని డప్పులు వాయిస్తున్నారు. నేను వద్దని చెప్పినా వినేవారుకాదు. అల్లాకాకుండా ఒకళ్ల అవసరానవసరాల జోలికి పోకుండా మన సంసారం మనం దిద్దుకుంటూ, ఒకవేళ కానీ పరకా మిగిలినా ఏ బాంకులోనో వేసుకుంటే ఇంత జనఘోష వుండేదా!" అంది.

"నిజమే! ఈసారి ఈకేసు తేలి మళ్లీ ఉద్యోగం రానీయి. నీవు చెప్పినట్లే వింటాను."

"నిజంగా, సస్పెన్షనేనా లేక...." అంది కన్నీళ్ళతో రాజేశ్వరి.

"ఊస్టింగ్ అనుకుంటున్నావా?లేదు రాజీ. నిజంగా. నాదాకా వచ్చినవి నూట యాభయి రూపాయలు మాత్రం. అవికూడా పైవాళ్లు అటూ ఇటూ తిరిగేటప్పుడు మూజువాణీ ఖర్చులక్రింద అయిపోయాయి. చేసిందల్లా నేరస్తులకు సహకరించటమే!" అన్నాడు.

"పోనీలెండి. భగవంతుడే వున్నాడు" అందిరాజేశ్వరి రేపుమీది ఆశతో! మళ్లీ మంచి రోజు వస్తుంది. ఎందుకు రాదు? అప్పుడు తన భర్తను తన చెప్పు చేతలలో పెట్టుకుంటుంది అనుకుని చెమర్చిన కళ్లు తుడుచుకుంది రాజేశ్వరి. □□


PASUTONE
(CATTLE CONDITIONER)



DOMESTO (P) Ltd

డొమెస్టో ప్రయివేట్ లిమిటెడ్
వారి

పశుటోన్ :

పశువుల ఆరోగ్యమునకు

నెమ్‌లెన్ట్:

ఈగలు, దోమలు
వ్రాలనివ్వక
పశువుల గాయములు
పుండ్లు త్వరగా మాన్పును

టాబ్‌యాస్ట్రిన్:

పశువుల ఆహారములో
ఖనిజ లవణములు
లోపించినప్పుడు
త్వరగా ఎదకు
వచ్చుటకు

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :

సిటి ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు,
భావన్నారాయణ వీధి, విజయవాడ – 1